మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

45 వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, శనివారం 22-01-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 105 పేజీలు : 08 వెల : 1 రూపాయి

పీఆర్సీ సహా పలు కీలక అంశాలకు కేబినెట్ ఆమోదం

అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం ఉదయం ప్రారంభమైన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. పీఆర్సీ సహా పలు కీలక అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉద్యోగులు రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఉద్యోగులకు జగనన్న టౌన్‌షిప్ లలో ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేబినెట్.. టౌన్‌షిప్‌లలో 10 శాతం ప్లాట్లు 20 శాతం రిబెట్ తో ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.

భేటీ ముగిసిన తర్వాత మంత్రి పేర్ని నాని.. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోళ్ల కోసం రూ. 5 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పిన మంత్రి.. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుకు నగదు చెల్లింపు ఉంటుందన్నారు.

క్యాబినెట్ నిర్ణయాలు

ఈబీసీ నేస్తం అమలుకు క్యాబినెట్ ఆమోదం

-ఈనెల 25న

[తరువాయి 2లో..

భారతదేశ ఇంధన భద్రత కోసం దేశీయంగా

చమురు ఉత్పత్తిని పెంచాలి

విశాఖపట్నం ఐఐపీఈ మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ఉపరాష్ట్రపతి

వార్త 7లో...



విపత్తుల నిర్వహణ ఎంతో కీలకం

- రెక్టార్ ఆచార్య కె.సమత

ఆంధ్రవిశ్వవిద్యాలయం : విపత్తులు సంభవించిన సమయంలో సమర్ధత, సమన్వయం, సన్నద్ధత కలిగి ఉండటం ఎంతో అవసరమని ఏయూ రెక్టార్ ఆచార్యకె.సమత అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో విపత్తు నిర్వహణపై నిర్వహిస్తున్న ఐడిఆర్‌సి కోర్సును ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విపత్తులు సంభవించిన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం ఎంతో అవసరమన్నారు. వీటిని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన వ్యవస్థను కలిగి ఉన్నామన్నారు. విభిన్న రంగాల నిపుణులు అందించే సూచనలు, జ్ఞానం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయాన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొడతాం

గాజువాక : (విజయభాను న్యూస్): విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార 344 వ రోజుకు చేరుకుంది. శుక్రవారం దీక్షలో పాల్గొన్న విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం ప్రతినిధులు కార్యకర్తలనుద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, యు రామస్వామి, నల్లి అప్పలరాజు జె.రామకృష్ణ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా ఈ ప్రభుత్వం మార్చారని వారన్నారు. అందులో భాగమే నేడు జీతభత్యాల పై ప్రభుత్వం విధిస్తున్న అనేక ఆంక్షలు దీనిలో ఉన్నాయని వారు వివరించారు. ఇప్పటికే శాశ్వత ఉద్యోగుల సంఖ్య తగ్గి కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్య దేశంతో పాటు ఈ కర్మాగారంలో కూడా పెరగడం మన కళ్లముందే జరిగాయని వారు వివరించారు. తద్వారా శాశ్వత ఉద్యోగుల హక్కులను హరించే విధంగా యాజమాన్యం వైఖరి మారిందని వారు అన్నారు. దాని పర్యవసానమే సెయిల్ లో అమలు చేసిన కొత్త వేతనాలను నేడు ఇక్కడ అమలు చేయటం లేదని వారు స్పష్టం చేశారు. కనుక ఈ పరిస్థితులను అధిగమించాలంటే మనకు ఉన్న ఏకైక మార్గమైన ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేయడం దానిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు.

దీక్షా శిబిరంలో బ్లాస్ట్ ఫర్నేస్ ప్రతినిధులు ఆర్ వెంకట్ రావు, సి హెచ్ సూర్యనారాయణ, పి. నగేష్, ఎమ్. అప్పారావు, సన్ని బాబు, డి శ్రీనివాసరావు, టి సుబ్బరాజు, సంతోష్ రాజు, కె. బాబు, సుబ్బరాజు,ఏ వల్లి, రవి కిరణ్, కె వీరస్వామి, సాయిరాము, ఎం జి శంకర్, వి వైకుంఠ రావు, జి వేణుగోపాలరావు, బాస్ అన్న, కె అప్పారావు తదితరులతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేస్తున్న బిజెపికి బుద్ధి చెప్పండి

- సీఐటీయూ నేత అప్పలరాజు

విశాఖ సిటీ (విజయభాను న్యూస్): కేంద్ర బిజెపి ప్రభుత్వం లాభాల్లో వుండే ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేస్తోందని, ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర ద్రోహం చేస్తున్న బిజెపికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, కార్మికులు ఫిబ్రవరి 23, 24న సమ్మె చేసి బిజెపి కి తగిన బుద్ధి చెప్పాలని లిసిఐటియు మధురవాడ అధ్యక్షులు డి. అప్పల రాజులి పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ పార్క్ వద్ద జరుగుతున్న దీక్షల్లో 295వ రోజు సీఐటీయూ ఆరిలోవ, మధురవాడ జోన్ నాయకులు కూర్చున్నారు. ఈ దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి అప్పలరాజు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం కారు చౌకగా పెట్టుబడిదారులకు కట్టబెడుతుందన్నారు. నేడు బిజెపి జాతీయ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందన్నారు. రైల్వే, రక్షణరంగం, ఆయిల్, విద్యుత్, జాతీయ రహదారులు వంటి వాటిని ప్రైవేటు నిర్వహణకు ఇవ్వబోతున్నారన్నారని విమర్శించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నష్టాల పేరుతో అమ్మేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. మోడీ వెనుక్కు తగ్గే వరకు ఈ ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఫిబ్రవరి 1 నుండి 7వరకు కోటి సంతకాలు ఉద్యమం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు వి. నరేంద్ర కుమార్, ఎస్. గౌరీ, ఎ. రామారావు, బి. రత్నం, సిహెచ్ సుధాకర్, డి. కొండమ్మ, ఎ. గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలపై దాడులు, వేధింపులు

- ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కు వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఏపీ టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడ్ని విశాఖలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న జగన్ సర్కార్‌పై, ఏపీలో మహిళలపై జరుగుతున్న నేరాలు, వేధింపులపై ఫిర్యాదు చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై నేరాలు, వేధింపులు పెరిగాయని,వీటిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తోన్న భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడ్ని కలిసి వినతి పత్రం అందజేసినట్లు టీడీపీ తెలిపింది. ఈ ప్రభుత్వం దిశ చట్టం పేరుతో ప్రజలను మోసం చేస్తోందని.. మహిళలపై పెరిగిన నేరాలలో ఎక్కువశాతం బాధితులు బలహీన వర్గాలకు చెందిన మహిళలే ఉంటున్నారని లేఖలో పేర్కొన్నారు.''

మొదటి పేజీ తరువాయి

పీఆర్సీ సహా పలు కీలక అంశాలకు కేబినెట్ ఆమోదం

ఈబీసీ నేస్తం పథకానికి సీఎం జగన్ శ్రీకారం
- 16 వైద్య కళాశాలల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం
- ఇప్పటికే ఉన్న 11 వైద్య కళాశాలల అభివృద్ధికి కేబినెట్ ఆమోదం
- వైద్య కళాశాలలకు రూ, 7,880 కోట్లు ఖర్చు చేసేందుకు ఆమోదం
- ప్రస్తుత వైద్య కళాశాలల అభివృద్ధికి రూ. 3,820 కోట్లు కేటాయింపు
-గ్రామీణ ప్రాంతాల్లో వాయిదాల్లో ఓటీఎస్ చెల్లింపునకు ఆమోదం
- రైతుల నుండి ధాన్యం కొనుగోళ్ల కోసం రూ. 5 వేల కోట్లు
-ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో రైతుకు చెల్లింపు
- ఉద్యోగుల నూతన పీఆర్సీకి ఆమోదం
- కోవిడ్‌తో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకం
-అగ్రవర్ణాల పేద మహిళలకు 45 వేలు ఆర్థిక సహాయం
- ఏటా 15 వేలు చొప్పున 45 ఏళ్ళ నుండి 60 ఏళ్ల మధ్య పేద మహిళలకు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం
- కిదాంబి శ్రీకాంత్ స్పోర్ట్స్ అకాడమీకి తిరుపతిలో ఐదెకరాల భూమి కేటాయింపు
- విశాఖలో అదాని డేటా సెంటర్‌కు భూ కేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం
- వన్ డిస్ట్రిక్ట్-వన్ మెడికల్ కాలేజీ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం

ఉద్యోగులతో సంప్రదింపులకు కమిటీ

ఉద్యోగులతో సంప్రదింపులకు కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, సిఎస్ సమీర్ శర్మలను కమిటీలో సభ్యులుగా చేర్చారు. ఉద్యోగులకు వాస్తవ పరిస్థితులు వివరించి, అపోహలు తొలగించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేశారు.

కంచి స్వామికి టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి దంపతుల ఆహ్వానం

తిరుపతి/కంచి (విజయభాను న్యూస్): తిరుచానూరులో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవకుండాత్మక శ్రీయాగానికి విచ్చేయాలని కంచి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామిని టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి దంపతులు ఆహ్వానించారు. శుక్రవారం సాయంత్రం వారు కంచి మఠంలో పీఠాధిపతిని కలిశారు. 50 సంవత్సరాల తరువాత తిరుచానూరులో నవకుండాత్మక శ్రీయాగం నిర్వహిస్తున్నట్టు వారు వివరించారు. శుక్రవారం ప్రారంభమైన ఈ యాగంలో చివరిరోజైన జనవరి 27వ తేదీ పూర్ణాహుతి కార్యక్రమానికి విచ్చేయాలని కోరారు. యాగంలో తప్పకుండా పాల్గొంటామని కంచి స్వామి తెలియజేశారు.

ప్రపంచ శాంతి కోసమే నవకుండాత్మక శ్రీయాగం

- తిరుచానూరులో వేడుకగా ప్రారంభమైన నవకుండాత్మక శ్రీయాగం

- 50 సంవత్సరాల తరువాత టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులచే నిర్వహణ

- అమ్మవారికి 34 గ్రా., బంగారు హారం బహుకరించిన ఛైర్మన్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు

తిరుమల /తిరుపతి (విజయభాను న్యూస్) : ప్రపంచ శాంతి, సౌభాగ్యం కోసం శ్రీ పద్మావతి అమ్మవారిని ప్రార్థిస్తూ తిరుచానూరు ఆలయంలో శుక్రవారం నవకుండాత్మక శ్రీ యాగం ప్రారంభమైంది. ఏడు రోజుల పాటు జరుగనున్న శ్రీయాగాన్ని కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో ఆలయంలోని శ్రీకృష్ణ ముఖ మండపంలో అర్చకులు శ్రీ వేంపల్లి .శ్రీనివాసన్ ఆధ్వర్యంలో ఏకాంతంగా ఈ యాగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఈ యాగాన్ని లో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 9. 30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు యాగశాలలో సంకల్పం, హోమాలు, చతుష్టానార్చన, అగ్ని ప్రతిష్ట, నిత్యపూర్ణాహుతి, నివేదన, వేద విన్నపం, మహామంగళహారతి నిర్వహించారు. సాయంత్రం 5 నుండి రాత్రి 9 గంటల వరకు చతుష్టానార్చన, శ్రీయాగం హోమాలు, లఘుపూర్ణాహుతి, మహానివేదన, వేద విన్నపం, మహామంగళహారతి చేపట్టి అమ్మవారి ఉత్సవర్లను సన్నిధిలోకి వేంచేపు చేస్తారు.

50 సంవత్సరాల తరువాత తిరుచానూరు అమ్మవారి ఆలయంలో 50 సంవత్సరాల తరువాత లోక కళ్యాణం కోసం టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి దంపతులు ఈ యాగం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ సుబ్బారెడ్డి దంపతులు 34 గ్రాముల బంగారు హారాన్ని కానుకగా ఇచ్చారు. అర్చకులు ఉత్సవ మూర్తికి ఈ హారాన్ని అలంకరించారు. జనవరి 27వ తేదీ వరకు యాగం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి దంపతులు ఏఈవో శ్రీ ప్రభాకర్ రెడ్డి అర్చకులు శ్రీ బాబు స్వామి పాల్గొన్నారు.

తిరుచానూరులో 50 సంవత్సరాల తరువాత వేడుకగా టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులచే ప్రారంభమైన నవకుండాత్మక శ్రీయాగం. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి 34 గ్రాముల బంగారు హారం బహుకరించిన చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు.

ఆదర్శ పంచాయితీలుగా ఎదగాలి

- జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు - ఏకగ్రీవ పంచాయితీలకు నజరానా

విజయనగరం(విజయభాను న్యూస్) : తమను చూసి స్ఫూర్తి పొందేలా, ఏకగ్రీవ పంచాయితీలన్నీ ఇతర పంచాయితీలకు ఆదర్శంగా రూపొందాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం మంజూరు చేసిన నగదు ప్రోత్సాహకాన్ని ఛైర్మన్ అందజేశారు. జెడ్‌పి సమావేశ మందిరంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామాల్లో సుహృద్భావ వాతావరణాన్ని కల్పించేందుకు, ఎన్నకలు లేకుండా పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న పంచాయితీలకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తోందని అన్నారు. జిల్లాలోని 146 గ్రామ పంచాయితీలకు రూ.8.75 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. ఈ మొత్తాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఖర్చు చేయాలని సూచించారు. ముఖ్యంగా కోవిడ్ విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో పారిశుధ్యంపై సర్పంచ్‌లు అధికంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ప్రతీ పంచాయితీకి ట్రైసికిళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్‌డబ్ల్యూపిసిలను వినియోగంలోకి తేవాలని సూచించారు. కొత్తగా ఏర్పడిన పంచాయితీలకు ప్రభుత్వ పరంగా అన్నివిధాలా సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కొత్త పంచాయితీల్లో సామాజిక భవనాల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కోవిడ్ సంక్షోభ సమయంలో కూడా, సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలన్నది ఆయన అభిమతమని అన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రతీఒక్కరికీ ఉందని ఛైర్మన్ స్పష్టం చేశారు. అయితే ముఖ్యమంత్రిపై కొందరు ఉద్యోగులు వ్యక్తిగతంగా విమర్శలకు దిగడాన్ని ఖండించారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొనే మంచి మనసున్న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అని, ఉద్యోగుల సమస్యల పట్ల కూడా ఆయన సానుకూలంగా స్పందిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఛైర్మన్ స్పష్టం చేశారు.

జిల్లా పంచాయితీ అధికారి సుభాషిణి మాట్లాడుతూ, 2వేల లోపు జనాభా ఉన్న ఏకగ్రీవ పంచాయితీలకు రూ.5 లక్షలు చొప్పున, 2 వేలు నుంచి 5వేల లోపు జనాభా ఉన్న పంచాయితీలకు రూ.10లక్షలు చొప్పున, 5వేలకు పైబడి 10వేల లోపు ఉన్న పంచాయితీలకు రూ.15లక్షలు చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని విడుదల చేసిందన్నారు. ప్రతీ గ్రామ సర్పంచ్ స్వచ్ఛ సంకల్పంపై దృష్టి పెట్టాలని, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయితీలుగా రూపొందించాలని కోరారు. జెడ్‌పి సిఇఓ టి.వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలు తలెత్తకుండా ఉండేందుకు, ఏకగ్రీవంగా ఎన్నుకున్న పంచాయితీలకు నగదు ప్రోత్సాహకాలను ఇచ్చే పద్ధతిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టారని చెప్పారు. దీనివల్ల చాలా పంచాయితీలు ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రోత్సాహకం క్రింద వచ్చే ప్రత్యేక గ్రాంటుతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకొనే అవకాశం కలుగుతుందని చెప్పారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ, ప్రోత్సాహకాన్ని మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

10వ తరగతి మార్కులిస్టు పడిపోయింది

యానాం సావిత్రినగర్‌కు చెందిన చెక్కా వెంకటేశులు S/o. సిహెచ్.మహాలక్ష్మికు చెందిన 10వ తరగతి మార్కులిస్టు రూల్ నెంబరు 1208113999 పడిపోయింది. ఈనెల 12వ తేదీన ఇంటి వద్ద నుండి యానాం వస్తుండగా దరియతిప్ప ఏటిగట్టు రోడ్డు మార్గమధ్యలో పడిపోయింది. ఇది ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము

చెక్కా వెంకటేశులు
S/o. సిహెచ్.మహాలక్ష్మి
Door No.5-11-49
సావిత్రి నగర్, యానాం.

Cell : 9553896456

100 కేజీల గంజాయి పట్టివేత

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 100 కేజీల గంజాయిని పట్టుకున్నామని గొలుగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ రాజారావు తెలిపారు. నర్సీపట్నం ఎఇఎస్ సూచన మేరకు కొయ్యూరు మండలం రొబ్బాసింగ్ గ్రామంలో ఆటోలో తరలిస్తుండగా ఈ గంజాయి పట్టుబడిందన్నారు. ఈ గంజాయితో పాటు చింతపల్లి మండలం కోరుకొండకు చెందిన కొండపల్లి పిన్నయ్య, జి.మాడుగుల మండలం ముప్వ చిట్టిబాబులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.900 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై గిరి పాల్గొన్నారు.

నూతన తారు రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన మండల (వైస్ ఎంపీపీ)

అరకులోయ (విజయభాను న్యూస్) : మండలం లోని బస్కి, పంచాయతీ, పరిధిలోని కంగువలస, గ్రామము నుండీ మొర్రిగుడ, గ్రామాల వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తారు రోడ్డు నిర్మాణపు పనులుశుక్రవారంఆ గ్రామంలో పర్యవేక్షించి తారు రోడ్డు నిర్మాణ పరిమాణం నాణ్యతతో ఉండాలని త్వరితగతిన రోడ్డు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు అలాగే కాంట్రాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల చట్టబద్ధత పై సానుకూలముగా స్పందించిన

ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

విశాఖపట్నం (విజయభాను న్యూస్): గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు గ్రామీణ వైద్యుల చట్టబద్ధత కొరకై కీ.శే.వైయస్.రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన 429 జీవో పునరుద్ధరణ కొరకు గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి,రాష్ట్రంలో ప్రారంభించబోయే వైయస్ఆర్ విలేజ్ క్లీనిక్ లలో అవకాశం కల్పించ వలసిందిగా కోరుతూ శుక్రవారం ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ను మర్యాద పూర్వకముగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర జోనల్ సెక్రటరీ,రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య సంఘం(ఫెడరేషన్) అదనపు కార్యదర్శి జంగం.జోషి కలసి ఒక వినతి పత్రమును సమర్పించారు.ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గ్రామీణ వైద్యుల చట్టబద్ధత కు సానుకూలముగా స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి తో గ్రామీణ వైద్యుల సమస్యలపై మాట్లాడి తగిన గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారని రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య సంఘం (ఫెడరేషన్) అదనపు కార్యదర్శి జంగం.జోషి తెలిపారు.

ప్రజాసమస్యలను వెలికితీయడంలో

విజయభాను దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోంది

విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రజాసమస్యలను వెలికితీయడంలో విజయభాను దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.శుక్రవారం వన్ టౌన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి విజయభాను నూతన క్యాలెండరు ను వాసుపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లో మీడియా పాత్ర మరువలేనిదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న విజయభాను యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో విజయభాను ప్రతినిధి సూరిబాబు, వైసీపీ యూత్ వింగ్ స్టేట్ సెక్రటరీ మన్యాల శ్రీనివాస్,నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కనకల ఈశ్వర్,జీవీఎంసీ 37 వ వార్డు కార్పొరేటర్ జానకిరామ్, స్థానిక నాయకులు అరుగుల రాజ కుమార్, బుల్లెట్ రవి, వెంకటరావు, బొట్ట రాము, శ్యామ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

- వాలాబు వైసీపీ నాయకులు ఆరోపణ

- పోడు పట్టాల పంపిణీలో ఎవరికీ న్యాయం జరగలేదు

దేవరాపల్లి (విజయభాను న్యూస్) : వాలాబు గ్రామంలో ప్రభుత్వం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పంపిణీ చేసిన కార్యక్రమంలో భాగంగా వాలాబు గ్రామ పంచాయతీ పరిధిలో గాని, గరిశింగి పంచాయితీ పరిధిలో గాని అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులను గుర్తించి మొదటి విడతగా 193 పట్టాలను అందించా మని 2వ విడతలో సుమారు 120 పైన పట్టాలు త్వరలోనే అందించుటకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఎందుకు ముసలి కన్నీరు కారుస్తున్నారో అర్థం కాలేదని స్థానిక వైసిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. ఈనెల 19న జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో గిరిజనులకు అన్యాయం జరిగిందని టిడిపి నాయకులు చేసిన ఆరోపణలను వారు కొట్టిపారేశారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే ప్రభుత్వంపైగానీ, ఎమ్మెల్యే గారిపైగాని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపైగాని అవాస్తవ ఆరోపణలు చేశారు తప్ప అందులో వాస్తవాలు లేవన్నారు. 193 పట్టాలు పంపిణీలో దాదాపు 70 శాతం తెలుగుదేశంపార్టీ, సీపీఎం పార్టీ, కార్యకర్తలకు, వారి సానుభూతి పరులకు అందజేయడం జరిగిందన్నారు. దీనిపై మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు మాకు అవసరం లేదు అని ప్రభుత్వానికి తిరిగి ఇవ్వగలరా అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు నాయకత్వం లో అభివృద్ధి జరుగుతూ ఉంటే ఓర్వలేనితనం తో మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

ఈ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఇకనైనా సరే ప్రజలును తప్పుదోవ పట్టించే విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.

ఈ సమావేశం లో వాలాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొడేల వీరాంజేయస్వామి (నానిబాబు), పోడేల అన్నపూర్ణ, జి.వరలక్ష్మి, పి. భీమరాజు, జె. దేముడు,పి. వరహాలు, పి. గున్నిబాబు, ఎం. లక్ష్మణరావు, వార్డు మెంబర్లు జీ.రాజులమ్మ, డి.జమ్ము నాయుడు తదితరలున్నారు.

సబ్బవరంలో

వైభవంగా సీతారాముల తీర్థం

సబ్బవరం (విజయభాను న్యూస్) : మండలంలోని సబ్బవరంలో శుక్రవారం సీతారాముల తీర్థ మహోత్సవం వైభవంగా జరిగింది శుక్రవారం ఉదయం 5నుండి గ్రామ పంతులుగారు సీతారాములకి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అత్యధిక సంఖ్యలో కరోనా నిబంధనలు పాటిస్తూ తమతమ మొక్కులు చెల్లించుకున్నారు ఆలయం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రసాదాలు వితరణ చేశారు ఈ పూజా కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనువాసరావు,బర్ల రమణ, కోన సోమేశ్వరరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అమర్ అన్నకు శుభాకాంక్షలు తెలిపిన గొన్న

పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి శాసనసభ్యులు అనకాపల్లిపార్లమెంటరీ వైసిపి అధ్యక్షులు, నమ్మిన ప్రజల సంక్షేమం కోసం నమ్ముకున్న కార్యకర్తల అభ్యున్నత కోసం గుడీవాడఅమర్ నాథ్ కు వైయస్ అర్ ఎయు యస్ యు జనరల్ సెక్రటరీ గొన్నా హేమ చందు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రానున్నరోజుల్లో మరిన్ను ఉన్నతపదవులు పోందాలానీ అకాక్షించారు.

మల్లాడి కి గజమాలతో ఘనసత్కారం

యానాం (విజయభాను న్యూస్) : నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారులకు జిఎస్‌పిసి, ఓఎన్‌జిసి సమురు సంస్థలు చెలించవలసిన 71/2 నెలల నష్ట పరిహారం 16.38 కోట్లు అలుపెరగని పోరాటం సంస్పరాలు తరబడి చేసి సాధించిన పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ను అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘ నాయకులు గజ మాలతో, దుశ్శాలువ లతో ఘనంగా సత్కరించారు. స్థానిక ఎర్రా గార్డెన్ లో గల మల్లాడి స్వగృహం వద్ద వందల సంఖ్యలో అభిమానులు చేరుకొని భారీ బాణా సంచా పేల్చారు తమకు తొమ్మిది సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి పరిహారం రప్పించి నందుకు కృతజ్ఞతగా ముఖ్య మంత్రి రంగస్వామి, మల్లాడి కృష్ణారావు ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. అనంతరం అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ఘనంగా సత్క రించారు ఈకార్యక్రమంలో మల్లాడి సామ్యూల్, గిడ్ల చంద్రరావు,పెండెం సూర్య ప్రకాష్ ,గుత్తుల రామారావు, మల్లాడి సత్తిబాబు, తోట రాజు,బీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పారాడ కణ్ణన్ అవతారంలో

అప్పన్న

సింహాచలం(విజయభాను న్యూస్) : శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో రాపర్తి ఉత్సవములు పురస్కరించుకుని 9వ రోజున స్వామివారు శ్రీ పారాడ కణ్ణన్ అవతార మూర్తిగా అలం కృతుడై కొండ పైనపుర వీధులలో వేద, దివ్య ప్రబంధ పారాయణల నడుమ తిరువీధి ఉత్సవం అత్యంత వైభవముగా జరిగినది తదుపరి స్వామివారిని ఉభయ దేవేరులతో ఆస్థాన మండపము నందు వేంచేపు చేసి స్వామివారికి వేద ఇతిహాస పురాణ దివ్యప్రబంధ పారాయణలు విన్నపము జరిపినారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM

I.P.38/2019

Between :
Sri Potnuru Prasad, S/o. Late P. Malleswara Rao, Hindu, aged 42 years,Kirana Business, R/at D.No.45-47-33/F2, Madeti Gardens, Akkayyapalem, Visakhapatnam. ...Petitioner
And :
R-8 : Sri Konathala Mohan, S/o. Not ascertained, Hindu, aged 45 years, Finance Business, R/at. Kota Veedhi, Gavarapalem, Anakapalli- 531002.
R-11: Sri Chanti, S/o. Not ascertained, Hindu, aged 38 years, Panshop and Finance, R/at D.No.44-45-37, Near Chekkudu rai Building, Akkayyapalem, Visakhapatnam-16.
R-14: Sri Narayanasetty Tavita Raju, S/o. Not ascertained, Hindu, aged 50 years, Kirana and Finance Business, R/at Abid Nagar, Akkayyapalem,Visakhapatnam-16.
R-15: Sri Potnuru Bhaskara Rao, S/o. Not ascertained, Hindu, aged 65 years, Kirana Business, R/at Srinivasa Nagar, Akkayyapalem, Visakhapatnam-16.
R-16: Sri Voona Mohan, S/o. Not ascertained, Hindu, aged 38 years, R/at Allipuram, Visakhapatnam.
R-18: Sri B. Rama Rao, S/o. Not ascertained, Hindu, aged 40 years, R/at D.No. 45-46-21/A, PRK Meghana Heights, 80 feet Road, Akkayyapalem, Visakhapatnam-16.
R-22: Sri V. Sai Baba, S/o. Not ascertained, Hindu, aged 40 years, R/at NGO's Colony, Akkayyapalem, Visakhapatnam-16.
...Respondents

NOTICE

Please take notice that the petitioner filed petition i.e. I.P.38/2019 against you for insolvent and the petition is adjourned to **01-02-2022** for your notice. So you are hereby informed to appear before the Hon'ble II Addl. Senior Civil Judge Court at Visakhapatnam at **10:30 A.M.** on **01-02-2022** in person or through an Advocate failing which exparte orders will be passed against you and the matter will be decided exparte.

(By Order of the Hon'ble
II Addl. Senior Civil Judge, at Visakhapatnam)

BEVARA SATYANARAYANA
BEVARA (K) DEEPTHI SREE
Advocates
48-5-52, Sri Nagar,
Visakhapatnam.
Cell: 9440527406

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE cum M.A.C.T., AT : VISAKHAPATNAM

M.O.P.132/2019

Between :
Kanireddy Swathi and 3 others ...Petitioners
And
B. Pentayya & Others …Respondents

NOTICE

To,
Respondent No. 4 :
Vegi Subba Laxmi,
W/o. Late Vegi Venkata Satyanarayana,
Hindu, aged 43 years, R/at D.No. 2-152,
Kotturu Sai Nagar, Sarada Nagar, Anakapalli,
Visakhapatnam District.

Please take notice that the above named petitioners filed the-above M.O.P. against you for claiming compensation of **Rs.40,00,000/-** and the matter coming for your appearance and stands posted to **17-02-2022,** on that day your personally or through Advocate attend before the Hon'ble Court at **10:30 A.M.,** failing which the Hon'ble Court is decided under the Court If law.

(By Order of the Hon'ble Court)

K. PRAKASA RAO & M.P. NAIDU
Advocates
Visakhapatnam
Cell: 9703485793

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM

I.A.354/2021 IN O.S.No.173 of 2021

Between :
Smt Pilla Hemalatha … Petitioner/Plaintiff
And:
1. Sri Pothina Ramajogi
2. Smt Pothina Saraswathi
3. Smt Tammina Mutyalamma ...Respondents/Defendants

NOTICE

R1. Sri Pothina Ramajogi, S/o.late Narasinga Rao, C/o.Tammina Penataiah, Hindu, aged 53 Years, resident of Nagarampalem Village, Madhurawada Post, GVMC, Visakhapatnam District-48.
R2. Smt Pothina Saraswathi, W/o.Pothina Ramajogi, Hindu, aged 46 years, resident of Nagarampalem Village, Madhurawada Post, GVMC, Visakhapatnam District-48.
R3. Smt Tammina Mutyalamma, W/o. Pentayya, Hindu, aged about 63 years, resident of Nagarampalem Village, Madhurawada Post, GVMC, Visakhapatnam District-48.

Please take notice that the above matter stands posted to **25-02-2022** for your appearance either in person or through a pleader on the above said date at **10.30 AM** failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(BY ORDER)

Visakhapatnam.

SRI G.SANYASI RAO
M.KRISHNA
Advocates
D.No.2-28, Rajivnagar,
Old Dairy farm post,
Visakhapatnam-40.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM

O.S.No.173 of 2021

Between :
Smt Pilla Hemalatha … Plaintiff
And:
1. Sri Pothina Ramajogi
2. Smt Pothina Saraswathi
3. Smt Tammina Mutyalamma ...Defendants

NOTICE

D1. Sri Pothina Ramajogi, S/o.late Narasinga Rao, C/o.Tammina Penataiah, Hindu, aged 53 Years, resident of Nagarampalem Village, Madhurawada Post, GVMC, Visakhapatnam District-48.
D2. Smt Pothina Saraswathi, W/o.Pothina Ramajogi, Hindu, aged 46 years, resident of Nagarampalem Village, Madhurawada Post, GVMC, Visakhapatnam District-48.
D3. Smt Tammina Mutyalamma, W/o. Pentayya, Hindu, aged about 63 years, resident of Nagarampalem Village, Madhurawada Post, GVMC, Visakhapatnam District-48.

Please take notice that the above matter stands posted to **25-02-2022** for your appearance either in person or through a pleader on the above said date at **10.30 AM** failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(BY ORDER)

Visakhapatnam.

SRI G.SANYASI RAO
M.KRISHNA
Advocates
D.No.2-28, Rajivnagar,
Old Dairy farm post,
Visakhapatnam-40.

విజయభాను సంపాదకీయం

వణికిస్తున్న ఒమిక్రాన్

కోవిడ్ కొత్త రకం 'ఒమిక్రాన్' ప్రపంచ దేశాలను తారెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం బయల్పడిన కోవిడ్-19 అతలాకుతలం చేయగా రెండవ ఉధృతిలో డెల్టా వేరియంట్ సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. ఆ ఉపద్రవం నుండి ప్రపంచం పూర్తిగా కోలుకోకమునుపే దక్షిణాఫ్రికాలో కొత్తగా కనుగొన్న బి.1.1.529 (ఒమిక్రాన్)తో కలకలం రేగింది. అసాధారణ మ్యుటేషన్ల కలయికగా ఒమిక్రాన్‌ను వైద్య పరిశోధకులు పేర్కొనడమే కాకుండా డెల్టా వేరియంట్ కంటే అత్యంత ప్రమాదకారి అని ప్రాథమికంగా నిర్ధారించారు. దక్షిణాఫ్రికాలో గుర్తించిన ఒమిక్రాన్ స్వల్ప సమయంలోనే ఐరోపా దేశాలకు వ్యాపించింది. జర్మనీ, బ్రిటన్, ఇజ్రాయెల్, బాట్స్‌వానా, హాంకాంగ్, ఆస్ట్రేలియాలలో ఒమిక్రాన్ కేసులు బయట పడ్డాయి. అప్రమత్తమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒమిక్రాన్‌ను ఆందోళనకర వేరియంట్‌గా ప్రకటించి అంతర్జాతీయ ప్రయాణాలపైన కఠిన ఆంక్షలు విధించాలని, వైరస్ కట్టడి చర్యలు చేపట్టాలని, వ్యాక్సినేషన్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించింది. ఆగేయాసియా దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేసింది. ఆలస్యంగా మేల్కొన్న భారత ప్రభుత్వం యథామామూలుగానే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచనలు చేస్తూ లేఖలు పంపించి చేతులు దులుపుకుంది. అంతర్జాతీయ విమానాల రాకపోకలపై ఇప్పటికైతే అచేతనావస్థలోనే ఉంది. ముంబయిలో ఒమిక్రాన్ కేసు నమోదైందన్న వార్త దేశాన్ని మరింత భయకంపితులను కావించింది.

కోవిడ్ రెండవ దశ ఉధృతికి మోడీ ప్రభుత్వ అలసత్వమే కారణమన్న వాస్తవం ప్రజలకు తెలిసిందే. వైరస్ ఆట ముగిసిందని స్వయాన అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించి ముందస్తు సన్నద్ధతకు గండి కొట్టారు. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం యావజ్జీవాలు కుంగుతాయి. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతి రోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. అనాలోచిత లాక్‌డౌన్లతో లక్షలాది వలస కూలీలు, పేదలు అన్నమో రామచంద్రా అని విలపించారు. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో కేంద్రం భీష్మించగా సాక్షాత్తు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ తన ప్రత్యేక నిధులను కాకుండా రాష్ట్రాలు తమకు కేటాయించిన విపత్తు సహాయ నిధి నుండి బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వమంది. ఒక్క పరిహారం విషయంలోనే కాదు. వైద్య సదుపాయాలకు సైతం రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చింది లేదు. వైరస్ కట్టడి, సహాయ చర్యలు తీసుకోవాలని ఉచిత సలహా ఇచ్చిందంతే. ఇప్పుడు ఒమిక్రాన్ రూపంలో మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో సైతం కేంద్రం ప్రేక్షక పాత్ర వహించడం బాధ్యతా రాహిత్యం.

ఇప్పటికైతే ఒమిక్రాన్ వ్యాప్తి వేగం, అది కలిగించే తీవ్ర ఆరోగ్య లక్షణాలపై పరిశోధనాత్మకంగా నిర్ధారణ కానప్పటికీ గతంలో ఎదురైన పరిణామాల రీత్యా ముందస్తు సన్నద్ధతకు కేంద్ర ప్రభుత్వం వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. అటువంటి చిత్తశుద్ధి మోడీ సర్కారులో లోపించింది. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. ప్రజల తలసరి ఆహార వినియోగం ఏడేళ్ల బిజెపి జమానాలో ఏకంగా తొమ్మిది శాతం తగ్గిపోయిందని ఎన్ఎస్ఎస్ సర్వే బట్టబయలు చేసింది. కరోనా వేరియంట్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధక శక్తి ఉండాలి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచన. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ ఒమిక్రాన్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. ఇక వ్యాక్సిన్‌కు ఇంతవరకూ నోచుకోని వారి పరిస్థితి ఏమిటి? వ్యాక్సినేషన్ మొదలై 11 నెలలు గడిచినా మూడవ వంతు జనానికి పూర్తి స్థాయిలో టీకాలు అందలేదు. ఈ వైఫల్యం ముమ్మాటికీ కేంద్రానిదే. తతిమ్మా రాష్ట్రాలు ఒమిక్రాన్, మూడవ దశపై వేగంగా అప్రమత్తవుతుండగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సమీక్షలకే పరిమితమైంది. మరి కార్యాచరణ ఎప్పుడు? రెండవ దశ ఎ.పి లో ఎంతగా భయోత్పాతం కలిగించిందో చూశాం. ఒమిక్రాన్ కట్టడిపై రాష్ట్రం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తం కావాలి. నిధులు, వైద్య సహాయ సహకారాలపై కేంద్రాన్ని నిగ్గదీసి నిలదీసి సాధించాలి.

కాపు సంక్షేమ యువసేన అధ్యక్షులుగా పీలా

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండల కాపు సంక్షేమ యువసేన అధ్యక్షులుగా పీలా శ్రీనును నియమించినట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యలమంచిలి నియోజకవర్గ కాపు సంక్షేమ యువసేన అధ్యక్షులు కర్రి కేశవ సూచన మేరకు కాపు సంక్షేమ సేవ రాష్ట్ర అధ్యక్షులు చేగొండి హరిరామజోగయ్య ఆదేశాల మేరకు శ్రీనును అచ్యుతాపురం మండల కాపు సంక్షేమ యువసేన అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ కాపు, బలిజ, తెలగ సంక్షేమాన్ని సక్రమంగా నిర్వర్తించి సంస్థ ఆశయాలు , సంస్థరూలుకు లోబడి సంస్థను నడిపిస్తానన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొట్టారి నరేష్ ,శానాపతి లోవ తాతారావు, సన్యాసిరావు, మండల కాపు సోదరులు అభినందించారు.

ఉచిత వైద్యం పేదల పాలిట వరం

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ఉచిత వైద్యం పేదల పాలిట వరమని ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు ఆధ్వర్యంలో మెడికోవర్ హాస్పటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు . సమాజ శ్రేయస్సు కోసం సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు . వైద్యులు శ్రీలేఖ్య వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కో - జడ్పీటిసీ నర్మాల కుమార్ , ఎంపిటీసీ ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి , ఎంపిటీసీ మేరుగు అరుణ అప్పలనాయుడు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ నిబంధనల మధ్యే 'ప్రజాభిప్రాయ సేకరణ'

- 24నుంచి మూడ్రోజుల పాటు వర్చువల్‌లో కార్యక్రమం
- ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై ఈ నెల 24, 25, 27వ తేదీల్లో ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో విశాఖలోని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో కచ్చితంగా కోవిడ్ నిబంధనలు పాటించాల్సిందేనని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి సీఎండీలకు సూచించారు. అదే విధంగా వర్చువల్ పద్ధతిలో జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణకు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, వినియోగ దారులకు కూడా ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. శుక్రవారం సీతమ్మధారలోని కార్పొరేటర్ కార్యాలయంలో ఈ మేరకు 'మాక్ పబ్లిక్ హియరింగ్' నిర్వహించారు. చైర్మన్‌తో పాటు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ఏర్పాట్ల వివరాలను ఈపీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావును అడిగి తెల్సుకున్నారు.

ప్రత్యక్ష ప్రసారంలోనూ....

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని https://www.elivetelecast.com/apercpublic-hearing వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించొచ్చని ఏపీఈపీడీసీఎల్ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డితో పాటు సభ్యులు ఠాకూర్ రాంసింగ్, పి.రాజగోపాల్ రెడ్డి, కార్యదర్శి సి.రామకృష్ణ, ఈపీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు, ఎస్పీడీసీఎల్ సీఎండీ హెచ్.హరనాథరావు, సీపీడీసీఎల్ సీఎండీ జె.పద్మ జనార్దనరెడ్డితో పాటు మూడు విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లు, సూపరింటెండెంటింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. మూడ్రోజుల పాటు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎవరైనా తమ అభ్యంతరాలను తెలియజేయాలనుకుంటే ఇక్కడి విద్యుత్ సర్కిల్ కార్యాలయం, డివిజన్ కార్యాలయం నుంచి గానీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని చెప్పవచ్చన్నారు. తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలియజేయాలనుకొనేవారు ప్రతి రోజు ముందుగానే నమోదు చేసుకున్న అభ్యంతర దారుల అభ్యంతరాలు విన్న తరువాత, విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో నమోదు చేసుకోని అభ్యంతర దారుల అభ్యంతరాలు కూడా స్వీకరించనున్నారన్నారు.

విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఐపీఎస్ ఉత్తర్వులు మేరకు సముద్రతీర ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో, సందర్శకులు ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా కాపాడడానికి "బీచ్ లైఫ్ గాడ్స్" విశాఖపట్నం సముద్రతీర ప్రాంతంలో సం సిద్ధంగా ఉంటారని, సముద్ర తీర ప్రాంతాన్ని సందర్శించే ప్రజలు తగినంత జాగ్రత్తతో ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ ఏ డి సి పి సి హెచ్. ఆదినారాయణ , ఈస్ట్ ఏసిపి హరీష్ చంద్ర మరియు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎం. రామారావు మరియు బీచ్ లైఫ్ గాడ్ లు పాల్గొన్నారు.

మాజీ మంత్రి గంటా తో బీటెక్ రవి భేటీ

మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన కడప జిల్లా పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ నేత, మాజీ ఎమ్మెల్సీ బీ టెక్ రవి. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

కార్యదర్శులకు ఫోగ్గింగ్ మిషన్లు పంపిణీ

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మండలంలోని గల గ్రామ పంచాయతీలకు 24 ఫోగ్గింగ్ మిషన్‌లను ఎంపిపి రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ సత్యవేణిలు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అరుణశ్రీ, ఈవోపిఆర్‌డి సీతారామలక్ష్మి పాల్గొన్నారు.

రేపు ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : స్థానిక చిన్నబజారు, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు అనగా ఆదివారం 47వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ అధ్యక్షుడు కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో అన్నిరకాల వయసుల వారికి, అన్నివ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం కోవిడ్ 19, నిబంధనల ప్రకారం జరుపబడును. ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించి రావాలని చెప్పారు.

తిక్కవాన్నిపాలెం లే అవుట్ కు ఎమ్మెల్యే అదీప్ రాజ్ వరాలు జల్లు

పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం తిక్కవాన్నిపాలెం పంచాయతీ లో జగనన్న హౌసింగ్ లే అవుట్ లో తిక్కవాన్నిపాలెం, ముత్యాలమ్మపాలెం, నాయుడు పాలెం, వాడ చీపురుపల్లి హౌసింగ్ లే అవుట్ నిమిత్తం గ్రౌండింగ్ లే అవుట్ ప్రాజెక్ట్ లబ్ధిదారులు తో గృహ నిర్మాణం మొదలు పెట్టడం గురించి తిక్కవాన్నిపాలెం లో గల లే అవుట్ లో ఏర్పాటు చేసిన సభ ప్రాంగణం కి ముఖ్య అతిథులు గా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేసి లబ్ధిదారులు తో గ్రావెల్ ఫిల్లింగ్ గురించి లబ్ధిదారులు తో చర్చించారు. ఈ సందర్భంగా సభ లో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పేద వాడు అనే వాడికి శాశ్వత నివాసం కల్పించాలి అనే గొప్ప ఉద్దేశం తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా ఆనందదాయకంగా ఉంది అని అన్నారు, అందులో భాగంగా తిక్కవాన్నిపాలెం, ముత్యాలమ్మపాలెం, నాయుడు పాలెం , వాడ చీపురుపల్లి ఈ యొక్క నాలుగు పంచాయతీ లు కు సంబంధించి ఇళ్ల పట్టాలను తిక్కవాన్నిపాలెం లో సుమారు 600 మందికి లబ్ధిదారులకు లే అవుట్ వెయ్యిడం జరిగింది అన్నారు, ఈ లే అవుట్ లో లెవెల్ కారణంగా గ్రావెల్ ఫిల్లింగ్ చెయ్యడం జరిగింది. అయినప్పటికీ కూడా ఇంకా మౌలిక సదుపాయాలు కోరగా రెండో సారి గ్రావెల్ ఫిల్లింగ్ చేసి అందచెయ్యాలి అని అనుకున్నాం, కొంచం ఆలస్యం అయ్యినప్పటికి కూడా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశిశులు తో కేవలం ఫిల్లింగ్ చేసుకొనటకు 1 కోటి 20 లక్షల రూపాయల ను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు, పెర్మన్నెంట్ ఎలెక్టరీఫికేషన్ కొరకు 50 లక్షల 50 వేలు రూపాయిలు, మంచినీటి సరఫరా కు 53 లక్షలు రూపాయిలు మంజూరు చెయ్యటం జరిగింది అని తెలిపారు. అదే విదంగా లబ్ధిదారులు అందరికి కూడా వాటి మీద అవగాహన కల్పించి , లబ్ధిదారులు అందరూ కూడా హౌసింగ్ మొదలు పెడితే నేరుగా లబ్ధిదారులకు గ్రావెల్ ఫిల్లింగ్ కి అవసరమైన డబ్బులు ను లబ్ధిదారుడుకు అందే విదంగా హౌసింగ్ అధికారులు కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని చెప్పారు. వీరి అందరికి కూడా ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ ఇసుక, సిమెంట్ ,ఐరన్ అన్ని మౌలిక సదుపాయాలు అందే విదంగా చూస్తాం అని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, పరవాడ ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ వైస్ ఎంపిపి బూస అప్పలరాజు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, ఎంపీటీసీ ఆర్జిల్లి దేవి రవి, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, ఎంపీటీసీ సురాడ బంగారు రాజు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, పిఎసియస్ చైర్మన్ బురద రాజు, వై.సి.పి నాయకులు బొంది అచ్చిబాబు, తిక్కడ సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రపు వరలక్ష్మీ సీతారామయ్య, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు,పెందుర్తి అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణ బాబు, ముత్యాలమ్మపాలెం మాజీ ఎంపిటిసి అమ్మోరు,హౌసింగ్ ఎఇ రెడ్డి , వర్క్ ఇన్స్పెక్టర్ రమణ, వై.సి.పి కుండ్రపు తాతజి, యమహా నాయుడు, పైల పైడం నాయుడు , ముఖ్య నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారుల మృతి

బూదరాళ్ల సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ

కొయ్యూరు (విజయభాను న్యూస్) : వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో రెండు పసికందుల ప్రాణాలు పోయారని బూదరాళ్ల సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సంజీవ్‌లు ఆరోపించారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని రాజేంద్రపాలెం పిహెచ్‌సి పరిధిలో గల బాలరేవుల హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో చౌడుపల్లి, బాలరేవుల గ్రామాలకు చెందిన కె.సత్యవతి, లోవరాజు, పాంగి సావిత్రి, సంతోష్‌లకు రెండున్నర, ఒకటిన్నర నెలల మగ శిశువులు మరణించడం బాధాకరమన్నారు. అయితే చౌడుపల్లి గ్రామానికి చెందిన రెండున్నర ఏళ్ల బాబుని రాజేంద్రపాలెం పిహెచ్‌సికి అనారోగ్యంతో బాధపడుతూ 31.12.2021 సాయంత్రం 4 గంటల సమయానికి తీసుకువస్తే డాక్టర్ అందుబాటులో లేరన్నారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించే తరుణంలో అంబులెన్స్ సర్వీస్ కోసం సిబ్బంది సంప్రదిస్తే ట్రైబల్ వెహికల్ అందుబాటులో ఉంది కానీ పెట్రోల్ లేదని, పెట్రోల్ వేసుకుంటే మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్తామని వారు సమాధానమిచ్చారని, దీంతో వార్డు మెంబర్ సంజీవ్ ఆసుపత్రికి చేరుకొని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పాడేరు ప్రాజెక్టు అధికారికి ఫోన్ ద్వారా విషయం చెప్పగా వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించగా విశాఖపట్నం కేజిహెచ్‌కి రిఫర్ చేయగా విశాఖ కేజిహెచ్‌లో ఆ బాబు చికిత్స పొందుతూ 01.01.2022న మధ్యాహ్నం 2.30 గంటలకు చనిపోవడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా 17.01.2022 రాత్రి 8.15 గంటలకు జి.మాడుగుల మండలం గడుతూరి గ్రామానికి చెందిన పాంగి సావిత్రి, సంతోష్ పురుగు కోసం బూదరాళ్ల పంచాయతీ బాలరేవుల అమ్మవారి ఇంటికి తీసుకురాగా బాబు జన్మించి నెలన్నర బాబుకి ఆరోగ్యం బాగోలేనందున రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తీసుకురావడం జరిగిందని, తీసుకొచ్చిన తర్వాత ఆసుపత్రి సిబ్బంది సరిగా పట్టించుకోవడం లేదని, డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల మెరుగైన వైద్యం అందలేదు. అలాగే మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ కోసం సంప్రదించగా అంబులెన్స్ అందుబాటులో లేవని వైద్య సిబ్బంది స్టాఫ్‌నర్సులు చెప్పారని తల్లిదండ్రులు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది రోగులను రిసీవ్ చేసుకునే విధానం బాగోలేదని వారు చెప్పారు. పిహెచ్‌సి డాక్టర్‌కు ఫోన్ చేస్తే గంట సేపు తర్వాత ఫోన్ లిఫ్ట్ చేశారని, అలాగే ట్రైబల్ వెల్ఫేర్ వెహికల్ అందుబాటులో ఉన్న వెహికల్ డ్రైవర్ మద్యం తాగేసి ఉన్నాడని, మా బాబుకు సకాలంలో వైద్యం అంది ఉంటే ప్రాణాలు పోయేవి కావని తల్లిదండ్రులు తాత రెడ్డి రాంబాబు వాపోయాడన్నారు. రాజేంద్రపాలెం డాక్టర్ సంపత్ వారానికి ఒక్క రోజు అనగా సోమవారం తప్పా మిగిలిన రోజులు విధులకు డుమ్మాకొట్టడం పరిపాలిటా మారిందన్నారు. ప్రజలకు సేవ చేయమని ఒక ఎంబిబిఎస్ డాక్టర్‌ని ప్రభుత్వం నియమించి నెలకు లక్షల్లో జీతభత్యాలు ఇచ్చి నియమిస్తే విధులకు డుమ్మా కొట్టి రోగులకు సకాలంలో అందుబాటులో ఉండటం లేదని వారు తెలిపారు.

ప్రైవేటు క్లీనిక్‌లు బయట ఏర్పాటు చేసుకొని కాలం గడుపుతూ మా గిరిజన ప్రజల యొక్క ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. వైద్య సిబ్బందికి, రాజేంద్రపాలెం డాక్టర్‌కు గిరిజనులంటే ఎందుకంతా వివక్ష చూపుతున్నారన్నారు. దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడను కలిసిన బొద్దపు



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ ని శుక్రవారం మిందిలో వున్న ఆయన నివాసం లో పరవాడ మాజీ జెడ్పిటిసీ మరియు సీనియర్ వై సి.పి నాయకులు బొద్దపు వెంకటరమణ-రమనమ్మ , ఈబోనంగి వైస్ సర్పంచ్ మేడశెట్టి వెంకట రావు , బోండా రమేశ్ కుమార్,బి.వి రమణ (వార్డు మెంబర్ మరియు ఎక్ ఆర్మీ),కుంద్రపు శ్రీనివాసరావు (లీగల్ సెల్), నక్క వరహలు రావు తదితర బృందం కలిసి గుడివాడ అమర్నాథ్ కి అనకాపల్లి వైయెస్సిపీ జిల్లా పార్లమెంట్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా మరియు ముంధస్థూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం "కలం ప్రస్థానం నూతన సంవత్సర క్యాలెండరును గుడివాడ అమర్ నాథ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసారు. ఈకార్యక్రమంలో నాయకులు తథితర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు సందర్శించిన రాష్ట్ర బీజేపీ నాయకులు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొండగొకిరిలో గ్రామ దత్త పుత్రుడు నిర్వహిస్తున్న లోకులగాంధీ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర బిజెపి గిరిజన మోర్చ్ అధ్యక్షుడు కురస ఉమామహేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకులగాంధీ యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్య, ఉన్నత స్థాయిని అందుకోవాలని పిలుపునిచ్చారు. నెహ్రూ యూవ కేంద్రం ద్వారా క్రీడాకారులకు కిట్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి గిరిజన మోర్చ్ ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు,యూవసైన్యం సభ్యులు లోకేష్, శివ, దిలీప్, స్వామి, లవకుశ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్యదేవుని

జన్మ నక్షత్ర పూజలు

అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా శుక్రవారం శ్రీ స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు.ముందుగా

వేకువజామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాతసేవతో మేలు కొలిపి అభ్యంగ స్నానమాచరింపశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు.అనంతరం 9 గంటలకు యాగశాలలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు,వ్రత పురోహితులు బ్రహ్మశ్రీ చామర్తి. కన్నబాబు తదితరులు ఆయుష్య హోమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ధహుతి గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్ మరియు దేవస్థానం అధి కారులు, సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తది తరులు పాల్గొన్నారు.

80వేల టన్నుల వెదురు సేకరణే లక్ష్యం

గొలుగొండ : 80వేల టన్నుల వెదురు సేకరణే లక్ష్యమని నర్సీపట్నం సబ్ డివిఎఫ్‌ఒ త్రిమూర్తులరెడ్డి అన్నారు. శుక్రవారం కేడిపేట రేంజ్ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొయ్యూరు సెక్షన్ పరిధిలో ప్రస్తుతం 6 వేలు టన్నులు వెదురు సేకరణ చేయగా, మార్చిలోగా మరో 80వేలు టన్నులు ఎదురు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నల్లగొండ టేకు ప్లాలంటేషన్లో టేకు నరివేత వేలం పాట ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. సిబ్బంది అప్ర మత్తంగా ఉండి విధులు సక్రమంగా నిర్వహిం చాలని ఆదేశించారు. అడవు రక్షణ, కలప అక్రమ రవాణాపై ప్రతేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేంజర్ వెంకటరావు, డిఆర్‌ఒ వెంకటరమణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎండుగడ్డికి గిరాకీ

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : ఎండుగడ్డికి గిరాకీ ఏర్పడింది. ఇటీవల వరి నూర్పులు పూర్తి కావడంతో తూర్పుగోదావరి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లపై గడ్డిని తీసుకువచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. రైతులు కూడా ఈ గడ్డిని అధికంగా కొనుగోలు చేస్తుండటంతో గిరాకీ ఏర్పడింది. గతంలో ఒక ట్రాక్టర్ గడ్డి రూ.8వేల నుంచి రూ.10వేల వరకు ఉండేది. ప్రస్తుతం ఇదే ట్రాక్టర్ ధర రూ.12వేల నుంచి రూ.15వేల వరకు పెరిగింది. అయినప్పటికీ రైతులు పశువులకు గ్రాసం కొరత లేకుండా కొనుగోలుచేసుకుంటున్నారు.

మాతృభాష వాలంటీర్‌లను రెన్యూవల్ చేయాలి

అరకులోయ (విజయభాను న్యూస్): మండల కేంద్రంలో తహశీల్దార్ ఆఫిసు ఎదురుగా మాతృ భాష వాలంటీర్స్ లను రెన్యూవల్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ మాతృభాష వాలంటీర్లు సంగం మరియు గిరిజన సంగం ఆధ్వర్యంలో శుక్రవారం గిరిజన సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కీల్లో సురేంద్ర ఆధ్వర్యంలో దీక్షలను ప్రారంభించారు.

ఎమ్మెల్యే అమర్ కు అభినందనలు వెల్లువ

పుష్పగుచ్ఛం అందజేసిన శుభాకాంక్షలు తెలిపిన నదియా

పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్ ఎస్ ఎమ్ ఈ డైరెక్టర్ శీలం నదియా శుక్రవారం అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్ నాథ్ ను పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. ముందుగా జన్మదినశుభాకాంక్షలు తెలియపరిచారు. రానున్న రోజుల్లో అయన మరిన్నీ జన్మదినవేడుకులు జరిపికోవాలానీ అకాక్షించారు. అనంతరము అనకాపల్లి పార్లమెంటరీ వైయస్ అర్ సిపి అద్యక్షులుగా నియమితులైనందుకుగానూ అనకాపల్లి శాసనసభ్యులు గుడీవాడ అమర్ నాథ్ కు ఎమ్ఎస్ ఎమ్ ఇ డైరక్టర్ శీలం నదియా ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు. ఈసందర్భంగా శీలం నదియా మాట్లడుతూ అయన ఎంచుకున్న రాజకీయరంగంలో మరిన్నీ ఉన్నతపదవులు పోందాలానీ అకాక్షించారు.

ఆసుపత్రి నిర్మాణానికి రూ.4 కోట్ల విలువైన భూమి దానం

- దాతను సత్కరించిన చందన నాగేశ్వర్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తన గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలనే ఉద్దేశంతో రూ.4 కోట్ల విలువైన భూమిని దానం చేసిన వృద్దురాలును రాజమహేంద్రవరం స్మార్టుసిటీ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ శుక్రవారం సత్కరించారు.

కడియం మండలం కడియపులంక గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పి హెచ్ సి) మంజూరైంది.

అయితే నర్సరీ రంగం విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలో భూసేకరణ కష్టంగా మారింది. వేరే గ్రామానికి ఈ ఆసుపత్రి వెళ్లిపోతున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న దివంగత అన్నందేవుల సర్వేశ్వరరావు సతీమణి రామ సూర్య సీతామాలక్ష్మి(బాస్కరమ్మ) తన తల్లిదండ్రులు ఈలి పాపారావు, అమ్మారావు జ్ఞాపకార్థం దాదాపు రూ. 4 కోట్ల విలువైన 80 సెంట్లు భూమిని విరాళంగా అందించారు. కడియపులంక నర్సరీ అసోసియేషన్ కార్యాలయం సమీపంలో అందరికీ అనువైన తూర్పు, ఉత్తరం రోడ్డు కలిగిన భూమి ఇవ్వడంతో అందులో మూడు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం భవనాలు నిర్మిస్తుంది. ప్రజల ఆరోగ్యానికి ఇంత విలువైన భూమిని దానం చేసిన బాస్కరమ్మను చందన నాగేశ్వరావు తో పాటు అధికారులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

తొలుత ఆస్పత్రికి కేటాయించిన భూమిని వారి కుటంబ సభ్యులతో పాటు తిలకించారు. లిప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్నలి ఆ మాటను నిజం చేశారని, అన్నందేవుల సీత మహా లక్ష్మీ స్వగృహానికి వెళ్ళి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. భూముల విలువలు విపరీతంగా పెరిగినప్పటికీ దాతృత్వం చాటుకోవడం చాలా ఆనందంగా ఉందని.ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ కొనియాడారు. భాస్కరమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులు అన్నందేవుల గంగాధరరావు, పార్వతి, దినేష్ పాపారావు,అన్నందేవుల వెంకట కృష్ణ,హరినాధరావు తదితరులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భాస్కరమ్మ, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మండల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు భుమి దానం చేసామని త్వరితగతిన ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని చందన నాగేశ్వర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రత్న కుమారి, ఎమ్మార్వో కె. సుజాత, పంచాయతీ కార్యదర్శి బి. శిరీష, కడియం మండల అధ్యక్షులు స్టాలిన్, రాష్ట్ర కార్యదర్సులు రావిపాటి రామచంద్రరావు మరియు గిరజాల బాబు, కడియపులంక త్రిసభ్య కమిటీ సభ్యులు తిరుములశెట్టి శ్రీను, వార రాము, ఎంపీటీసీ అన్నందేవుల దుర్గరావు, బోడపాటి సత్తిబాబు, అరేటి వెంకట్రావు, చీకట్ల మాచరయ్య, నాగిరెడ్డి రామకృష్ణ,గాధ రామకృష్ణ, కొత్తపల్లి శివాజీ,ముత్యం జగదీష్, అయ్యప్ప, అడ్డగెళ్ళ రమేష్, తాడల రఘు,బోడపాటి మూర్తి, పంతం తాతాజీ పెనుమాక వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ గ్రౌండ్ టెస్టులకు

కరోనా పరీక్షలు తప్పనిసరి

సీఐ శివ గణేష్

యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి లో జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్ సెలక్షన్స్ కు యానం నుంచి పాల్గొనే అభ్యర్థులు తప్పనిసరిగా కరోనా పరీక్ష చేయించుకుని సర్టిఫికెట్ పొందాలన్ని దీనికి సంబంధించి యానం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కరోనా పరిక్షలకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్లు గూటం శివ గణేష్ ,ఆరవిచలం లు తెలిపారు ఈ మేరకు స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ పుదుచ్చేరి డి జి పి అదేసాల మేరకు అభ్యర్థులు పరీక్షలు చేయించు కుని సర్టిఫికెట్ పొంది సెలక్షన్ కు వెళ్లాలని అదేవిధంగా పాజిటివ్ వచ్చిన అభ్యర్థులు పది రోజులు క్వారంటైన్ అనంతరం డిజిపి ఆదేశాల మేరకు మరొకసారి సెలక్షన్స్ నిర్వ హించబడతాయని అన్నారు నిబంధనలు పాటించి పరీక్షలు చేయిం చుకుని సెలక్షన్స్ కి వెళ్లాలని అభ్యర్థులకు సూచించారు.

అక్షయ పాత్ర ఫౌండేషన్ మూడోవ విడత కోవిడ్‌లో

ప్రభుత్వ హాస్పిటల్స్ వద్ద భోజన పాకెట్స్ వితరణ ప్రారంభం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రతి రోజు అక్షయ పాత్ర ఫౌండేషన్ వారి ద్వారా విశాఖ మహానగరంలో 6000 భోజనము పాకెట్స్ కోవిడ్ కష్ట కాలములో రోగి సహాయకులకు, హెల్త్ వర్కర్స్ , నిరాశ్రయులు మరియు రోజువారీ కూలీలు కొరకు కంచరపాలెం లో గల అక్షయ పాత్ర వంటశాల మరియు గంభీరములో గల అక్షయ పాత్ర వంటశాల నుంచి తయారు కావించి అక్షయ పాత్ర ఫౌండేషన్ వాహనములద్వారా నగరములో 25 కేంద్రాలలో 6000 భోజన పాకెట్స్ వితరణ చేయడం జరుగుతుంది .

భోజన వితరణ చేయు ప్రదేశాలు

1. ప్రభుత్వ ఛాతి హాస్పిటల్ , ప్రభుత్వ గొంతు , చెవి , ముక్కు హాస్పిటల్ . ప్రభుత్వ మానసిక రోగుల హాస్పిటల్ , ప్రభుత్వ విక్టోరియా హాస్పిటల్, నిరాశ్రయులకు , రైల్వే స్టేషన్, సింహాచలం , పాత పోస్ట్ ఆఫీస్ జంక్షన్ , రెల్లివీధి , రాంజీ ఎస్టేట్, తాటిచెట్లపాలెం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆనందపురం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీమునిపట్నం మొదలగు కేంద్రాలలో అవసరమున్న రోగి సహాయకులకు , ఆరోగ్య కార్యకర్తలకు, పేదలకు భోజన వితరణ మును తమ వంతు సహాయముగా దాతల సహకారముతో అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు ప్రారంభిచడం జరిగింది .అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యములో భోజన పాకెట్స్ పంపిణి కార్యక్రమము . హాస్పిటల్స్ కు వచ్చు రోగి సహాకుల కొరకు అక్షయ పాత్ర ఫౌండేషన్ దాతల సహకారముతో దేశవ్యాప్తముగా భోజన పాకెట్స్ వితరణ చేయడం ప్రారంభించినారు. సామజిక వంతశాలలో భోజనమును కోవిడ్ నియమ నిభందనలు ప్రకారము తయారు చేయంచి, అక్షయ పాత్ర ఫౌండేషన్ భోజన సరఫరా వాహనములలో భోజనము పంపిణి చేయడం జరుగుతుంది .ఈ కార్యక్రము ద్వారా రోగి సహాయకులు, హెల్త్ వర్కర్స్, నిరశ్రేయులు లబ్ది పొందుచున్నారు .

ఇంకా మరికొద్ది మంది దాతలు సహకరిచినచో ఇంకా ఎక్కువ సేవ చేయగలమని అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తదాస గారు తెలిపినారు .

దాతలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8184887108

కోవిడ్ మొదటి లాక్ డౌన్ లో 567345 భోజన పాకెట్స్ మరియు రొండోవ విడత కోవిడ్ లాక్ డౌన్ లో 741986 భోజన పాకెట్స్ విశాఖపట్నం మహానగరంలో వితరణ చేయడం జరిగింది. కోవిడ్ మూడోవ విడత వ్యాప్తి జరుగుతున్న ఈ తరుణములు భోజనము అవసరము వున్నా వారి కొరకు అక్షయ పాత్ర వారు మేము వున్నాము అని ఈ భోజన పంపిణి కేంద్రాలను ప్రారంభిచడం జరిగింది. ఈ కార్యక్రము కొరకు సహకరించిన దాతలకు డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ అక్షయ పాత్ర ఫౌండేషన్ ధన్యవాదములు తెలిపినారు.

నేడు వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

అనకాపల్లి (విజయభాను న్యూస్) : నేడు వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఉత్తరాంధ్రలోని పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొద్దపు ప్రసాద్, కార్యదర్శి యడ్ల గోవింద, ఉపాధ్యక్షులు రౌతు సతీష్, దోమ రౌతు రవి శంకర్, సహాయ కార్యదర్శులు మద్దాల చిరంజీవి రమణ, కరణం గౌరీ ష, కోశాధికారి ఉమామహేశ్వరరావు లు తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఆలయానికి వెదుల్ల పూర్ణ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో గుడి అలంకరణ చేపట్టామన్నారు. అలాగే వివిధ నేల వేషాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం నాలుగు గంటల నుంచే ఆలయ ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తుల సందర్శన అనంతరం అమ్మవారిని వేల్పుల వీధి, పట్టణ పుర వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగించినట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆలయం దగ్గర అ నాగిరెడ్డి ఈశ్వరరావు, తాతాజీ, గుమ్మాల చిన్నారి, ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేపడతా మన్నారు. విజయనగరం వారి పులి వేషం తాడేపల్లిగూడెం వారి

అమ్మవారి తలకాయల ప్రదర్శన, విశాఖ వారి వయ్యారి భామలు వగలమారి భక్తులు, విజయనగరం వారిచే గరిడి, కాకినాడ వారిచే గోపాల గోపాల డాన్స్ కార్యక్రమం, కృష్ణాజిల్లా వారిచే డబ్బుల డాన్స్, సబ్బవరం వారిచే పూసల డాన్స్, కొత్తూరు వారిచే తప్పుడు గుళ్ళు, ఇవే కాక కోలాటం కార్యక్రమం, తీన్మార్ డాన్స్, వేల్పుల వీధి నృత్య ప్రదర్శన. తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఏర్పాట్లు కార్యక్రమంలో దోమరౌతు రామారావు, పప్పల ఆదినారాయణ మాస్టారు, గరికి వెంకట్రావు, మద్దాల నూకరాజు, లంక లక్ష్మణ రావు, మద్దాల కూర్మా రావు, కర్రి సత్తిబాబు, బుద్ధిరెడ్డి మురళి, వాకాడ బాబు, వాకాడ నర్సింగ్, యు .అప్పారావు తదితరులు ఉన్నారు.

యానాంలో 83 మందికి కరోనా పాజిటివ్

యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో శుక్రవారం ఒక్క రోజే 83 కరోనా పాజిటివ్ కేసులు వచ్చాయి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన పరీక్షల్లో 83 మంది పాజిటివ్ రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది నిబంధనలు కఠినంగా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టారు సామాజిక దూరం, మాస్క్,శాంటేజర్ తో పాటు శుభకార్యాలకు, అశుభకార్యాలకు నిబంధనల ప్రకారం గా అనుమతి ఇవ్వనున్నారు ఇప్పటికే 400 చెరువులో కరోనా కేసులు ఉండటంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పరిపాలనా ధికారి అమన్ శర్మ కోరారు.

ఐటీడీఏ స్పందనకు 52 ఫిర్యాదులు

పాడేరు (విజయభాను న్యూస్) : స్థానిక ఐటీడీఏ లో శుక్రవారం నిర్వహించిన స్పంద నకు 52 ఫిర్యాదులు స్వీకరిం చారు. సబ్ కలెక్టర్ వి అభిషేక్ వివిధ మండలంలో నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. సోలార్ పంప్,పవర్ టీలర్లు, ఉపాధి కల్పన, తాగు నీటి సమస్య పరిష్కారానికి వినతులు వచ్చాయి. ఈ కార్య క్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి ప్రభాకర్ రావు, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కరోనా బారినుండి రాష్ట్ర ప్రజలు బాగుండాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కరోనా బారినపడి విలవిలలాడుతున్న రాష్ట్ర ప్రజలను కాపాడి చల్లగా చూడాలని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారిని వేడుకున్నారు. టి డీ పి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, మాజీమంత్రి , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు జిల్లా మంత్రి అవంతి శ్రీనివాసరావుకి, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు కరోనా థర్డ్ వేవ్ విజృంభించి సోకిన సందర్భంగా అందరూ వేరంగా కోలుకొని వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఆనందంగా వుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కాసరపు నాగరాజు, తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, కార్యదర్శిలు కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, షేక్ అన్వర్, మాజీ కౌన్సిలర్లు పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, వాసుపల్లి వంశీ, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, గండిబోయిన పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందుబాటులోకి తేవాలి

– వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సి.హెచ్.రామారావు

విశాఖపట్నం(విజయభాను న్యూస్): జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులకు సాంకేతికత అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అధికారులను కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. తక్కువ ఖర్చుతో పంటలను సాగుచేసేందుకు సబ్సిడీపై యంత్రాలను అందించాలన్నారు. భూసార పరిస్థితులను బట్టి అధిక దిగుబడినిచ్చే పంటలను, పాడి, మత్స్య పరిశ్రమ లకు సంబంధించి సూచనలు సలహాలు అందించాలన్నారు. పంట లోన్లు అర్హత గల వారికి ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని బ్యాంకు అధికారులను కోరారు.

వ్యవసాయ శాఖ సంచాలకులు బి. మోహన రావు మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రం లో కస్టమ్ హైరింగ్ కేంద్రాలను మార్చి నెల నాటికి అందుబాటులోనికి వస్తాయని చెప్పారు. ట్రాక్టర్ల సర్వీసింగ్ సెంటర్ లను జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రబీలో పంట మార్పిడి కి సంబంధించి బోరుబావుల కింద వరికి బదులు అపరాలు, చోడి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. అనకాపల్లి ఆర్. ఏ. ఆర్. ఎస్. శాస్త్రవేత్త మాట్లాడుతూ కాల్షియం, ఐరన్ పోషకాలతో నిండిన బయో పోర్టిఫైడ్ రాగి రకం ''ఇంద్రావతి''ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

పశుసంవర్ధక, మత్స్యశాఖ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ ఇతర అనుబంధ శాఖలు పౌరసరఫరాల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పథకాలను గురించి వివరించారు. ఈ సమావేశంలో సలహా సంఘ సభ్యులు ఎం.సరస్వతి, ఎస్. రమణ, జి.ఆనందరావు మత్స్య శాఖ జె.డి. లక్ష్మణరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్ ప్రసాద్, పౌరసరఫరాల కార్పొరేషన్ డి ఎం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిహారం రప్పించింది నువ్వా? నేనా

... మల్లాడి

యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలోని సమురు సంస్థలు చేపట్టిన కార్యకలాపాల వల్ల ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు సంస్థలతో జరిగిన ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన బకాయి ఏడున్నర నెలల పరిహారం 16. 38 కోట్లు రపించింది నేనే అని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు ఈ మేరకు స్థానిక ఎర్రా గార్డెన్ లో గల తన స్వగృహంలోని స్థానిక నాయకులు, మత్స్యకార నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు 2011 సంవత్సరం నుండి పుదుచ్చేరి ప్రభుత్వం సమురు సంస్థలతో అలుపెరగని పోరాటం చేసి అనేక సమావేశాలు నిర్వహించి 103 రోజులు %స్త్రంజూ౨% గేటు వద్ద 63 గ్రామాల మత్స్యకారులు ధర్నా చేసినప్పటికీ నీ వయసెంత నువ్వెంత నువ్వుఎక్కడ అని మల్లాడి స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ అశోక్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు తాను చేసిన దాన్ని అశోక్ చేసినట్టుగా సోషల్ మీడియాలో ప్రసారం చేయడం సరికాదన్నారు ఎన్నికై తొమ్మిది నెలలు వస్తున్నప్పటికీ ఈ తొమ్మిది నెలల్లో అశోక్ చేసింది ఏమిటి నేను చేసింది ఏమిటనేది ప్రజలకు తెలుసన్నారు దీనిపై ఓపెన్ డిబేట్ కి సైతం తాను సిద్ధమన్నారు ఇప్పటికైనా మల్లాడి పై పోటీ చేసి గెలవాలంటే ఎవరైనా సరే మరో జన్మ ఎత్తాల్సిందే అన్నారు గత ఎన్నికలలో తాను పోటీలో లేకపోవడం వల్ల ఈ అవకాశం మీకు వచ్చిందే తప్ప తాను పోటీలో ఉంటే కనీసం డిపాజిట్లు కూడా కష్టమే అని గుర్తు చేశారు

పిఆర్సీ అమలు చేసి ఉద్యోగులను ఆదుకోవాలి

అనకాపల్లి (విజయభాను న్యూస్) : ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్లు పిఆర్సీ అమలు చేసి, వారిని ఆదుకోవాలని శాసన మండలి మాజీ సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు డిమాండ్ చేసారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, కోట్ని రామకృష్ణతో కలిసి మాట్లాడారు. విజయసాయిరెడ్డి ఉద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సీతో 20 శాతం జీతాలు పెరుగుతాయని, కాకిలెక్కలు చెప్పడం తగదన్నారు. ఉద్యోగం నమ్మించాలని గారడీలు చేస్తున్నారని, విమర్శించారు. జీత బత్యాలు పెరుగుతాయని, ఆశతో ఉద్యోగులు తీరా జీతాలు తగ్గుతాయని, తెలిసి ఉద్యమ బాట పట్టారన్నారు. వారికి న్యాయం చేయాలన్నారు. ఎన్నికల ముందు మెరుగైన పిఆర్సీ ఇస్తామని, ప్రకటించి, మోసం చేయడం తగదన్నారు. ఉద్యోగుల జీతాల్లో కోత విదించిన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచిపోతారన్నారు. ఉద్యమాన్ని అనిచివేయడం అవివేకమన్నారు.

జీతాలు తక్షణమే చెల్లించాలంటూ విఒఎల నిరసన

కొయ్యూరు (విజయభాను న్యూస్) : ఏపీ వివో ఏల ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో తమకు బకాయిపడ్డ 7 నెలలు జీతాలు వెంటనే చెల్లించాలని కొయ్యూరు మండలంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, వివో ఏల సంఘం నాయకులు వై. అప్పలనాయుడు, మల్లేష్, చంటి మాట్లాడుతూ తమకు 7 నెలల జీతాలు చెల్లించలేదని సంక్రాంతి పండుగకు జీతాలు అందక పోవడం వల్ల మా కుటుంబంలో ఆనందంగా ఉండవలసింది పోయి ఆ ఆనందాన్ని కోల్పోయామన్నారు ఇప్పటికైనా వెంటనే బకాయి పడ్డ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ వైరస్ ఈ సమయంలో కూడా మాస్కులు ధరించి తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వివోఎల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించి కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద భీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపిఎం, ఎంపిడిఒ, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఒఎలు జాను. శోభన్ బాబు. భవాని. నూకరాజు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వసతులతో కోవిడ్ కేర్ కేంద్రాలు

- ప్రతి నియోజకవర్గానికి కోవిడ్ కేర్ సెంటర్

- గృహంలో సరైన వసతులు లేనివారికోసం ఉచిత వసతులతో 820 పడకలతో కోవిడ్ కేర్ కేంద్రాలు

ఒంగోలు (విజయభాను న్యూస్) : కోవిడ్ బారిన పడిన తక్కువ కరోనా లక్షణాలతో బాదపడుతున్న వారికోసం జిల్లాలో 820 పడకలతో కోవిడ్ కేర్ కేంద్రాలు జిల్లా కలెక్టర్ ప్రవీన్ కుమార్ ఆదేశాలతో ప్రారంభించామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, యస్సీ కార్పొరేషన్ మరియు జిల్లా కోవిడ్ కేర్ కేంద్రాల నోడల్ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కోవిడ్ బారిన పడి గృహంలో సరైన వసతులు లేని కోవిడ్ బాదితులు ఈ ఉచిత సదుపాయం ఉపయోగించు కోవాలని శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కోవిడ్ బారిన పడినవారు భయపడవల్సిన పనిలేదని ప్రభుత్వ పరంగా జిల్లా కలెక్టర్ ప్రవీన్ కుమార్ గారి ఆద్వర్యంలో జిల్లా యంత్రాంగం కోవిడ్ నియంత్రణ ఏర్పాట్లు చేసిందన్నారు. అలాగే ప్రజలు కూడా కోవిడ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, విదిగా మాస్కులు ధరించాలని సానిటైజర్స్ వాడుతు, భౌతిక దూరం పాటించాలని తప్పన సరిగా ప్రభుత్వ నిభందనలు పాటించి కోవిడ్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని శ్రీనివాస విశ్వనాథ్ కోరారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాలలో కోవిడ్ కేర్ కేంద్రాలు ఏర్పాటు చేసి కోవిడ్ కేర్ కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రవీన్ కుమార్ అదేశించారని దానిలో భాగంగా జిల్లాలో గిద్దలురు, కొండెపి మినహాయించి అన్ని నియోజకవర్గాల్లో కోవిడ్ కేర్ కేంద్రాలు ఏర్పాటు చేసామని తిరుమల తిరుపతి దేవస్థానం, కళ్యాణ మండపంలు అందుబాటులో ఉన్నందు వలన మిగిలిన నియోజకవర్గాలలో కూడా కోవిడ్ కేర్ కేంద్రాలు ఏర్పాటు చేస్తా మన్నారు. కోవిడ్ కేర్ కేంద్రాల సమా చారం, డ్యూటీ అదికారుల పేర్లు వారికి సంభందించిన ఫోన్ నెంబర్లు ప్రజల ప్రయోజనార్థం అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని సమాచారం సహ కారం కోసం సంభందిత నోడల్ అదికారులను సంప్రదించవచ్చని ఈడి యస్సీ కార్పొరేషన్ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

వనదుర్గమ్మ వారి ఆలయంలో
ఘనంగా చండీ హోమం

అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యహ వచనం,అమ్మవారికి మూల, మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహమూర్తి, అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,చిట్టెం. వాసు, చిట్టెం.నగేష్,కూచిభట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వా దములు అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదములు అందజేశారు.

గెమ్మెలి ఆర్టీసీ బస్సు సర్వీసును
ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు (విజయభాను న్యూస్) : పాడేరు నుండి జి.మాడుగుల మీదుగా గెమ్మెలి వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును శుక్రవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రారంభిం చారు. పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో పార్టీ శ్రేణులతో కలిసి జెండా ఊపి గెమ్మెలి బస్సు సర్వీసును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రయాణికులతో కలిసి గెమ్మెలి బస్సులో ప్రయాణించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి గ్రామానికి రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలనే లక్ష్యంతో మారుమూల ప్రాంతా లకు ఆర్టీసి బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నరసింగరావు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మత్యరాస గాయత్రి, జి.మాడుగుల వైస్ ఎంపిపి కుడుముల సత్యనారాయణ, వైసిపి నాయకులు కొట్టగుల్లి కొండాజీ, నాగేంద్ర, అల్లాడ నాగేష్, గెమ్మెలి సర్పంచ్ కొండబాబు,ఆర్ టీ సి డి ఎం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం
25 రోజులకు రూ.94.44 లక్షలు

అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను కోవిడ్ నిబంధనలు పాటిస్తూ శుక్రవారం నిర్వహించారు.గడచిన 25 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.94,44,426/-(తొంభై నాలుగు లక్షల,నలభై నాలుగు వేల,నాలుగు వందల ఇరవై ఆరు రూపాయలు) రాగా బంగారం 23 గ్రాములు,వెండి 257 గ్రాములతో పాటు విదేశీ కరెన్సీ యుయస్ఏ డాలర్లు 102,నేపాల్ రాష్ట్ర బ్యాంక్ రూ.5/- లభ్యమయ్యాయి.

ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కొండలరావు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది,వ్రత పురోహితులు,అర్చకులు,నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

గొలుగొండ (విజయభాను న్యూస్): గొలు గొండ మండలం గుండుపాల గ్రామంలో నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం వారి సహకారంతో గోల్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ జాగు రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో గల మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. వారి కాళ్ళపై వారు నిలబడి వారి కుటుంబాలకు అండగా ఉంటూ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే మరొక అతిథి గోల్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బంగారు ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో నిరుద్యోగ సమస్యకు దీటుగా మహిళలు వృత్తి విద్యల్లో ఏదో ఒక దానిలో నైపుణ్యం కలిగి ఉండాలని, అలా ఉండేందుకు నెహ్రూ యువ కేంద్రం మీకు కల్పించిన ఒక సదవకాశం ఈ టైలరింగ్ శిక్షణా కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొరుప్రోలు సత్య నారాయణ, వైస్ ప్రెసిడెంట్ కూండ్రపు సత్యనారాయణ, లిఫ్ట్ ఎన్జీఒ సీనియర్ అడ్వ యిజర్ వివి.రావు, దక్ష వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అడిగర్ల సతీష్, శ్రీవేమ యువజన సేవా సంఘం సెక్రటరీ బోళెం శివ, లైఫ్ లైన్ వెల్ఫేర్ సొసైటీ ట్రెజరర్ ప్రసాద్, ఎన్వైకె వాలంటీర్ సత్యసాయి, మహిళలు, పాల్గొన్నారు.

భారతదేశ ఇంధన భద్రత కోసం దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచాలి

- **పెట్రోకెమికల్ రంగంలో పరిశోధన, అభివృద్ధి (ఆర్&డీ) కి మరింత ప్రాధాన్యత కల్పించాలి**
- **పెట్రోలియం రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధికి మరింత కృషి జరగాలన్న ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**
- **పరిశ్రమలు, విశ్వవిద్యాలయాల మధ్య అనుసంధానం అత్యంత కీలకమని వెల్లడి**
- **పునరుత్పాదక విద్యుదుత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**
- **కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో టీకాకరణ ద్వారా ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితినుంచి కాపాడుకోవాలని ప్రజలకు సూచన**

విశాఖపట్నం ఐఐపీఈ మొదటి స్నాతకోత్సవానికి హాజరైన ఉపరాష్ట్రపతి



విశాఖపట్టణం (విజయభాను న్యూస్) : దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచేందుకు పెట్రోకెమికల్ రంగంలో పరిశోధన, అభివృద్ధి (ఆర్&డీ) కి మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని తద్వారా భారతదేశ ఇంధన అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరం ఉందని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. శక్తి ఉత్పాదన రంగంలో ఆత్మనిర్భరత సాధించాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి, దేశీయంగా చమురు ఉత్పత్తిని, పెట్రోకెమికల్స్ ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు. భారతదేశంలో పునరుత్పాదక విద్యుదుత్పత్తికి విస్తృతమైన అవకాశాలు న్నాయన్న ఆయన, ఈ దిశగా వినూత్నమైన, సృజనాత్మకమైన ఆలోచనలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణంలో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ) ప్రథమ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఉపరాష్ట్రపతి విచ్చేశారు. 2017లో పార్లమెంటులో చేసిన చట్టం ఆధారంగా జాతీయ ప్రాధాన్య సంస్థగా ఐఐపీఈని గుర్తించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశంగా ఉన్న భారత్, తన అవసరాలకోసం 80 శాతం విదేశాల నుంచి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయాన్ని ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, దేశీయంగా చమురును వెలికితీయడం ద్వారా భారతదేశానికి ఇంధన భద్రతను అందిండచంతోపాటు విదేశీ మారక ద్రవ్యాన్ని పెంచుకునేందుకు వీలుపడుతుందన్నారు. పెట్రో నిల్వలున్న ప్రాంతంలో చమురు వెలికితీతను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం హైడ్రోకార్బన్ ఎక్స్ ప్లోరేషన్ లైసెన్సింగ్ పాలసీ (హెల్ప్)తో పాటు వివిధ విధానపరమైన సంస్కరణలు తీసుకువ స్తోందని గుర్తుచేశారు. పెరుగుతున్న

జనాభా, పారిశ్రామి కీకరణ కారణంగా దేశవ్యాప్తంగా ఇంధన డిమాండ్ పెరుగుతోందన్న ఉపరాష్ట్రపతి, 2045 నాటికి భారతదేశం ఇంధన డిమాండ్ రేటు 3శాతం చొప్పున కన్నా ఎక్కువగా పెరుగుతుందని, అదే సమయంలో మిగిలిన దేశాల ఇంధన డిమాండ్ రేటు 1 శాతం చొప్పున కంటే తక్కువగా ఉండనుందనే విషయాన్ని గుర్తుచేశారు. ఇందుకోసం పెట్రోలియం రంగంలో నైపుణ్యత కలిగిన మానవ వనరుల అభివృద్ధిని పెంచుకునేందుకు ఉన్న అడ్డంకులను అధిగమించాలని, విశ్వవిద్యాలయాలు-పరిశ్రమల మధ్య అనుసంధానతను పెంచుకోవడం ద్వారా మార్కెట్ అవసరా లకు అనుగుణంగా ముందుడుగేసేందుకు ప్రయత్నించాల న్నారు. ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన పరిశోధనలు చేసేదిశగా పీహెచ్ డీ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న ఆయన, విద్యారంగంలోనూ వివిధ అంశాలను ఒకేసారి నేర్చుకునేందుకు వీలు కల్పించాలన్నారు. నూతన విద్యావిధానం - 2020 ఈ దిశగా బాటలు వేస్తుందని ఉపరాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. భారతదేశంలో సౌర, పవన, అలల ద్వారా, వివిధ మార్గాల్లో పునరుత్పాదక విద్యుదుత్పత్తిని చేసేందుకు విస్తృతమైన అవకాశాలున్నాయన్న ఉపరాష్ట్రపతి, ఈ శక్తి సామర్థ్యాలను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఐఐపీఈ వంటి విశ్వవిద్యాలయాలు ప్రత్యేకమైన శిక్షణను అందించాల న్నారు. ఈ దిశగా జరుగుతున్న ప్రతి చిన్న ప్రయత్నాన్ని కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణ వ్యవస్థకు లాభం చేసిన వారమవుతామన్నారు.

ఈ దిశగా ఐఐపీఈ అనుకున్న లక్ష్యాలను చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి, పెట్రోకెమికల్ రంగంలో అవసరమైన పరిశోధనలను ప్రోత్సహించేందుకు ఐఐపీఈలోని అపారమైన అనుభవమున్న అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా కరోనా మరోసారి విస్తృతమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కోవిడ్-19 నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి, ప్రతి ఒక్కరూ టీకా తీసుకోవాలని సూచించారు. ఈ దిశగా ప్రభుత్వాలు చేస్తున్న కృషికి పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్య నిపుణులు, సమాజంలోని వివిధ రంగాల ప్రతినిధులు బాధ్యతగా సహకరించాలని పేర్కొన్నారు. టీకాకరణ ద్వారానే ఒకవేళ కరోనా సోకినా ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం, ఐసీయూలో చేరాల్సిన అవసరం రావని, టీకాకరణ మన ప్రాణాలకు రక్షణగా నిలుస్తుందని, అందుకే ప్రతిఒక్కరూ బాధ్యతగా టీకాలు తీసుకోవాలి' అని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

తాను ప్రారంభించిన విశ్వవిద్యాలయ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్న ఉపరాష్ట్రపతి, డిగ్రీలు పొందుతున్న విద్యార్థులకు అభినందనలు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పెట్రోలియం, సహజవాయువు శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, ఐఐపీఈ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పీకే బానిక్, ఐఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వీఎస్ఆర్కే ప్రసాద్, ఐఐపీఈతోపాటు వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాఖ శారదాపీఠంలో వనదుర్గ యాగం పూర్ణాహుతి

పెందుర్తి (విజయభాను న్యూస్): విశాఖ శ్రీ శారదాపీఠంలో మూడు రోజులపాటు నిర్వహించిన వనదుర్గ యాగానికి శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి సమక్షంలో పండితులు ఈ క్రతువును చేపట్టారు. యాగంలో భాగంగా 21 పారాయణలు జపించి, 21 హోమాలను నిర్వహించారు. పండితులు శాస్త్రోక్తంగా భీజాక్షరాలను, మూల మంత్రాలను చదివారు. విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాలకు ముందు ప్రతి ఏటా వనదుర్గ యాగం చేపట్టడం ఆనవాయితీ. లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ, వార్షికోత్సవాలు నిర్విఘ్నంగా సాగాలని ప్రార్థిస్తూ ఈ యాగాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది ఫిబ్రవరి 7న ప్రారంభమై 11వ తేదీ వరకు విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాలు జరగనున్నాయి. పీఠం ఆధిష్టాన దేవత శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి అంగ దేవతగా వనదుర్గ అమ్మవారు వెలిసింది. రాజశ్యామల అమ్మవారి ఆలయ ప్రాంగణంలోనే వనదుర్గ అమ్మవారి ఆలయం కూడా ఉంది. ఇక్కడ వనదుర్గ అమ్మవారు మంత్ర స్వరూపకంగా పూజలు అందుకుంటోంది. దశ మహావిద్యలో వనదుర్గ యాగానికి విశేష ప్రాధాన్యత ఉంది

నైపుణ్యాలను విద్యలో భాగం చేయాలి

- మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవడం సాధ్యపడుతుంది : ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్): నైపుణ్యాలను విద్యలో భాగం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన జర్మన్-ఏపి ఫోరం ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ మూడవ రౌండ్‌టేబుల్ చర్చా వేదికలో వీసీ ప్రసాద రెడ్డి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ తన ఆలోచనలు చర్చావేదికలో పంచుకున్నారు. నైపుణ్యాలతో కూడిన విద్య నేటి తరానికి అందించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. విద్యాభ్యాసం పూర్తిచేసి ఉద్యోగంలో చేరిన తరువాత సంబంధిత నైపుణ్యాలను పెంపొందించుకునే ప్రయత్నం చేయడం గతంలో జరిగేదన్నారు. నేడు దీనికి భిన్నంగా విద్యాభ్యాసం జరుగుతున్న సమయంలోనే అవసరమైన నైపుణ్యాలను పొందే దిశగా ప్రోత్సహించడం, అనువైన పరిస్థితులను కల్పించడం సాధ్యపడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు నైపుణ్యాలను అందించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలను ఉదహరించారు. రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా యువతకు ఉపయుక్తంగా మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ కోర్సులను అందించాలని నిర్ణయించిందని వివరించారు.

భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయుక్తంగా స్కిల్‌బేస్డ్ సర్టిఫికేషన్ అందించడం సాధ్యపడు తుందన్నారు. తద్వారా విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలను మెరుగు పరచడం జరుగుతుందన్నారు. ఏయూలో నెలకొల్పిన ఐఓటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనితీరు, పరిశోధనల ప్రగతిని వివరించారు. ఏయూలో అమెరికన్ కార్నర్ తరహాలో, జర్మన్ కార్నర్‌ను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు.

జంతు సంక్షేమ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జంతు సంక్షేమ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జంతు సంక్షేమం పై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనధికార జంతు బలులు , పశువుల అక్రమ రవాణాలను అరి కట్టేందుకు తీసుకోవలసిన చర్యల గురించి పశుసంవర్ధక, పోలీసు, రవాణాశాఖ, దేవదాయశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

జిల్లాలో ఉన్న గోశాలలు, కెనైన్ బ్రీడర్స్ ఖచ్చితంగా ఏనిమల్ వెల్ఫేర్ బోర్డు వారి గుర్తింపు పొందుటకు చర్యలు తీసుకోవాలన్నారు. సింహాచలం దేవస్థానంకు భక్తులు సమర్పించే దూడలు కమిటీ ఆధ్వర్యంలో పకడ్బందీగా దత్తత జరగాలన్నారు.

ఎన్నికలు ఎప్పుడైనా గెలుపు వైకాపా దే

- సిఎం జగన్ పై చెక్కుచెదరని ప్రజాదరణ - స్పష్టం చేసిన సర్వే నివేదికలు

- ఒన్ డిస్ట్రిక్ట్-ఒన్ ఎయిర్ పోర్ట్ కాన్సెప్ట్ తో ప్రతి జిల్లాలో ఎయిర్ పోర్ట్

- కళాకారులకు అండగా సిఎం జగన్

- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని సీ ఓటర్- ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే తేల్చిచెప్పిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వియయసాయి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ప్రజాదరణ అణుమాత్రం తగ్గలేదని ఈ సర్వే నివేదిక స్పష్టం చేసిందని అన్నారు.

ప్రతిజిల్లాకూ ఒక విమానాశ్రయం ఉండేలా వన్ డిస్ట్రిక్ట్.. వన్ ఎయిర్పోర్ట్ కాన్సెప్ట్ కు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారని అన్నారు. విమానాశ్రయాలు అన్ని జిల్లాల్లో ఏకరీతిగా ఉండాలని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారని తెలిపారు.

కళాకారుల పట్ల సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ తనను కదిలించిందని సినీదిగ్గజం కైకాల సత్యనారాయణ పేర్కొన్నారని అన్నారు. ఈ మేరకు తన అనారోగ్య సమయంలో సహాయం అందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కైకాల లేఖ రాశారని చెప్పారు.ముఖ్యమంత్రి ఔదార్యం చూశాక రాష్ట్రం మంచి మనిషి చేతుల్లో ఉందనే విశ్వాసం కలుగుతోందని కైకాల లేఖలో పేర్కొన్నట్టు ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com